ప్రజాజ్యోతి

# వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

ఆదివారం 29-06-2025 పేజీలు : 7

వరంగల్, జూన్ 28

ఉపాధిహామీ పథకం కింద వర్షాకాలంలో కూలీలతో పలు రకాల పనులు చేయించే విధంగా ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు శ్రీకారం చుట్టారు. జాబ్ కార్డు ఉన్న ప్రతీ కుటుంబం వంద రోజుల పనులను సద్వినియోగం చేసుకునేలా అధికారులు, సిబ్బంది ఉపాధిహామీ కూలీలకు అవగాహన కల్పించారు. కొత్త పనులకు గ్రామ పంచాయతీల్లో దరఖాస్తులు ఇవ్వాలని రైతులను కోరారు. అయితే కూలీలు ఎంతగా పెరిగితే అంత నిధులను కేంద్ర ప్రభుత్వం అందజేస్తోంది. మ్యాన్ డేస్ పెరిగితేనే ఇతర నిర్మాణలకు నిధులు ఇచ్చే విధంగా ఈ పథకం రూపకల్పన చేశారు.పంట కాల్వలు, చేపల చెరువు, ఇంకుడుగుంతలు, కంపోస్ట్ ఎరువు, పంట పొలాలకు రోడ్ల నిర్మాణం, మొక్కలు పెంచడంతో పాటు పండ్ల తోటలు, కొబ్బరి మొక్కలు, పామాయిల్ మొక్కల పెంపకం, మునగ, జామ, బత్తాయి, మామిడి, సపోట, వెదురు వనం పెంచడం, మేకలు, గొర్రెల షెడ్లు, కోళ్ల ఫారాల నిర్మాణం చేపడతారు. ఇవేకాకుండా మరో 18 రకాల పథకాలు కూడా ఉన్నాయి. అయితే ఈ పనులు రైతులకు అనుసంధానం చేయడం వల్ల వ్యవసాయంలో మేలు జరుగుతుంది. భూమి చదునుతోపాటు వివిధ పథకాలను వర్తింప చేసేందుకు ఈజీఎస్ అధికారులు పల్లెబాట పడుతున్నారు.

# ఉపాధిహామీలో కొత్త పనులు



- కొత్త పనులు ధరఖాస్తులు సమర్పించుకోవాలని కూలీలకు అవగాహన
- రైతులను ఉపయోగ పడే పనుల ఎంపికకు ప్రాధాన్యత

6 లో..

## కస్తూర్బా బాలికల పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



6 లో..

లింగాల గణపురం, జూన్, 28 (ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, తెలంగాణ మోడల్ స్కూల్ ల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ సంబంధిత అధికారులతో సందర్శించి నిర్వహణ తీరును పర్యవేక్షించారు. విద్యార్థులతో మాట్లాడుతూ కలెక్టర్ భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి మెనూపై వారి ఇష్ట ఇష్టాలను అడిగి తెలుసుకున్నారు.

నేరాల నియంత్రణకు పోలీసు అధికారులు

## సమర్ధవంతంగా పనిచేయాలి

జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

5 లో..



## వాజేడు నాగారంలో వైద్య శిబిరం



**వాజేడు, జూన్ 28, (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిదిలోగల మండల కేంద్రంలోని వాజేడు నాగారం గ్రామంలో వైద్యాధికారి మధుకర్ ఆధ్వర్యంలో శనివారం మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధుల పట్ల ఇంటింటికి వైద్య సర్వే నిర్వహించి శివాలయం వీధిలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి 36 మంది రోగులను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. పరీక్షించుకున్న వారిలో గర్భవతులు, బాలింతలు, క్షయ వ్యాధి, రక్తపోటు, మధుమేహం వంటి వారు ఉన్నారు. అలాగే కాలి ప్రదేశంలో వర్షపు నీరు పేరుకుపోయి ఉండడంతో ఆ నీటిలో తిమోపాస్ మందును చల్లారు. గ్రామంలోని ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, దోమలు, ఈగల ద్వారా వ్యాపించు వ్యాధులపై అవగాహన కల్పించి, కాచి చల్లార్చిన నీరు త్రాగాలని, దోమతెరలను వాడాలని, తీసుకోవలసిన జాగ్రతల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధుకర్, హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అదనపు తరగతి గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**టేకుమట్ల జూన్ 28 ప్రజా జ్యోతి న్యూస్ :**
టేకుమట్ల మండలంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో 230 లక్షలతో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులు ప్రయోగశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హాజరై ప్రారంభించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు పాఠశాల స్పెషల్ అధికారి స్వప్న విద్యార్థులతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పాఠశాల ఆవరణంలో ఎమ్మెల్యే కలెక్టర్ మొక్కలు నాటినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.ప్రతి విద్యార్థి సమాజానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఉపాధ్యాయ నియామకాలు చేపట్టామన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఏడాదిలో 54 వేల ప్రభుత్వ ఉద్యోగాలకు భర్తీ చేయడంతో పాటు ఇతర ప్రభుత్వ ఉద్యోగాలకు పదోన్నతులు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు.విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకొని పట్టుదలతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు.విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు అందజేశారు.స్పెషల్ అధికారి స్వప్న పాఠశాలకు చేతిపంపు,ప్రహరీగోడ, డయాన్ నిర్మాణం కావాలని అడిగిన మేరకు కలెక్టర్ నిధులు విడుదల చేస్తామని తెలిపారు.జిల్లాలోని అన్ని గురుకుల పాఠశాలల ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి గురుకుల పాఠశాలల కు కావలసిన అన్ని వసతులను కల్పిస్తామని కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే,కలెక్టర్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి,జిల్లా విద్యాశాఖ అధికారి శైలజ,తహసిల్దార్ విజయలక్ష్మి,ఎంపీడీవో అనిత,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్,మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి,మార్కెట్ డైరెక్టర్ లింగంపల్లి కిరణ్ రావు,కత్తి సంపత్,బండ శ్రీకాంత్, తోట గట్టయ్య, దసారపు సదానందం,క్రాంతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలను రైతులు కొనుగోలు చేయవద్దు

### -రెండవ అదనపు న్యాయ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి హారిక



**రాయపర్తి ,జూన్ 28, ప్రజాజ్యోతి:**
నకిలీ విత్తనాలను రైతులు కొనుగోలు చేయవద్దని రెండవ అదనపు న్యాయ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి హారిక సూచించారు. శనివారం రాయపర్తి మండలంలోని రైతు వేదికలో నకిలీ పత్తి విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ పంట సీజన్ ప్రారంభం కాకముందే కొంత మంది గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి గ్రామాల్లో ప్రభుత్వ నిషేధిత నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతున్నారని వాటిని రైతులు కొనుగోలు చేయవద్దన్నారు. నకిలీ పత్తి విత్తనాలు వాడితే రైతులు నష్టపోతారని తెలిపారు. ప్రభుత్వం ఆమోదం పొందిన లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దనే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలని, కొన్న వాటికి రశీదులు తీసుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లు ఎవరికైనా సమాచారం తెలిస్తే పోలీసులకు లేదా వ్యవసాయ అధికారులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, వరంగల్ న్యాయ సేవ అధికారిని రజనీ, వర్ధన్నపేట సీఐ కొమ్మూరి శ్రీనివాస రావు, రాయపర్తి ఎస్ఐ రాజేందర్, మండల వ్యవసాయ అధికారి వీరభద్రమ్ మరియు రైతులు పాల్గొన్నారు.

# దొడ్డ మోహన్ రావు సేవలు మరువలేని





**చెన్నారావుపేట జూన్ 28( ప్రజా జ్యోతి):**
చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలో నిర్వహించిన దాత ,పారిశ్రామికవేత్త దొడ్డ మోహన్ రావు సంతాపసభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సంపేట ప్రాంత ప్రజలు గర్వపడేలా గొప్ప దాతగా, పారిశ్రామికవేత్తగా ఎదిగిన దొడ్డ మోహన్ రావు జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం తను పుట్టి పెరిగిన గ్రామా,ప్రాంతా ప్రజల ఆకాంక్షమేరకు ఎన్నో సేవా మరియు అభివృద్ధి కార్యక్రమాలలో దాతగా పాల్గొన్నారు ఆధ్యాత్మిక, భక్తీ భావాన్ని కలిగించే గొప్ప ఆలయాలను శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం,శ్రీ రామ లింగేశ్వర ఆలయలను నిర్మించి శాశ్వతంగా ఈ ప్రాంత ప్రజల మదిలో స్థిరస్థాయిగా నిలిచిపోతారు నియోజకవర్గ ప్రజల వైద్య సేవలకోసం నిర్మించిన మెడికల్ కళాశాలకు 20 ఎకరాల స్థలాన్ని దాతగా అందించినందుకు వారికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను నేను శాసనసభ్యుడిగా నియోజకవర్గంలో చేస్తున్నా అభివృద్ధి కార్యక్రమాలలో దాతగా పాల్గొన్నారు ఈ గ్రామంలోని చెరువులను మిషన్ కాకతీయ కార్యక్రమంలో భాగంగా దత్తాత తీసుకొని అభివృద్ధి చేశారు ఎందరో పేద విద్యార్థుల చదువులకోసం ఆర్థిక సహాయం అందించారూ,కరోనాతో చనిపోయిన పేద కుటుంబ లను ఆదుకున్నారు దాతగా మోహన్ రావు ఈ ప్రాంత ప్రజలకు చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిఉంటాయివారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో: మండల పార్టీ ఇంచార్జి, మాజీ మున్సిపల్ చైర్మ పర్సన్ ,మాజీ జడ్పీటీసీ,కౌన్సిలర్ మాజీ ఎంపిటిసిలు,మాజీ సర్పంచ్ లు, సొసైటీ డైరెక్టర్ లు,వివిధ గ్రామాల ప్రజలు,అన్ని సంఘాల మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి


### - సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్



**వాజేడు, జూన్ 28, (ప్రజాజ్యోతి):**
జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని వాజేడు మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ అన్నారు. ఈ సందర్భంగా రత్నం రాజేందర్ మాట్లాడుతూ కేంద్రంలో బీజెపి ప్రభుత్వం కార్మిక చట్టం 29ని రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని, ఈ లేబర్ కోడ్ లను కార్మికులకు నష్టం చేకూర్చే పద్ధతిలో తీసుకువచ్చిందని, వీటి వలన కార్మికులకు ఉన్న హక్కులను హరించి వేస్తుందని, కార్మికులు సంఘటితం అయ్యేందుకు సంఘాన్ని ఏర్పరచుకునేందుకు వీలు లేకుండా చేసిందని, కనీస వేతనాల చట్టాన్ని కూడా సవరణ చేసిందని కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ లాంటి సౌకర్యాలు లేకుండా చేస్తుందని, ఈ నాలుగు లేబర్ కోడ్ ల వలన కార్మికులు నష్టపోతున్నారని, దీనిపై దేశవ్యాప్తంగా సమ్మె జరుగుతుందని, ఈ సమ్మెలో వాజేడు మండలంలో ఉన్న స్కీమ్ వర్కర్లు, గ్రామపంచాయతీ వర్కర్లు, సంగటిత, అసంఘటిత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొప్పుల రఘుపతిరావు, కంబాలపల్లి కొండయ్య, సరిత, వసంత, లక్ష్మి, జ్యోతి, చెన్నం ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# పలువురు కుటుంబాలను పరామర్శించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

రాయపర్తి జూన్ 28, ప్రజాజ్యోతి:
రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారంవరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఏకేతండా గ్రామంలోమాజీ సర్పంచ్ మూడు రవీందర్ ఇటీవల అనారోగ్యంతో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా శనివారం వారిని పరామర్శించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి. అలాగే రాయపర్తి మండల కేంద్రంలో ఇటీవల మల్లెల శశి రేఖ కుటుంబ సభ్యులను పరామర్శించింది 50 కిలోల బియ్యం 5 కేజీలను అందించిన శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ముఖ్య నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గుగులోత్ జాజు నాయక్ మాజీ ఎంపీటీసీ ఐత రామ్



చందర్, పార్టీ ముఖ్య నాయకులు గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, గబ్బేట యాకయ్య, ఎల్లస్వామి, సాయి గౌడ్, చందు సతీష్, ఉబ్బని సింహాద్రిస్థానిక నాయకులు అయిన మాజీ ఎంపీటీసీ మునవత్ వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు హలవత్ రమేష్,పార్టీ ముఖ్య నాయకులు మాలోత్ వసుందర్, మూడు రవి, జనార్దన్, సురేందర్,తదితరులు పాల్గొన్నారు.

# పేసా గ్రామసభ అనుమతి లేకుండా భూ సేకరణ ఎలా చేస్తారు

- ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఏ.ఎన్. ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి
- పేసా గ్రామసభ అనుమతి లేని 13వ డిస్ట్రిబ్యూటర్ నిలుపుదల చేయాలి
- తహసీల్దార్ కు వినతిపత్రం అందించిన ఆదివాసీ రైతులు

వెంకటాపురం,జూన్ 28 (ప్రజాజ్యోతి) :
ఆదివాసీలు నిర్వాసితులు అయితేనే ఈ దేశం అభివృద్ధి చెందుతుందా..?అని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు ప్రశ్నించారు. శనివారం ఆయన ముకునూరు పాలెం రైతులతో కలిసి వెంకటాపురం జెడ్ లోని సర్వే నెంబర్ 101,102 లోని భూములను క్షేత్ర పరిశీలన చేశారు. అనంతరం వెంకటాపురం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి తహసీల్దార్ వేణుగోపాల్ కు రైతులతో కలిసి వినతిపత్రం అందజేశారు. పాలెం వాగు ప్రాజెక్ట్ కి సంబంధించిన 13వ డిస్ట్రిబ్యూటర్ కాలువను ముకునూరు పాలెం,కమ్మరి గూడెం ఆదివాసీల భూముల్లో తీయడాన్ని ఆదివాసీ రైతులు వ్యతిరేకిస్తూ ఉన్నారని ఆయన తహసీల్దార్ వేణుగోపాల్ కు తెలిపారు. రైతులకు తెలియకుండా వారి భూముల్లో పిల్ల కాలువను తీయడానికి సర్వే చేయడం సరికాదన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎల్.టి. ఆర్,పేసా చట్టాలను విస్మరించి ఆదివాసీల సాగు భూములను ప్రభుత్వం తీసుకోవాలని ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదన్నారు. పేసా గ్రామసభ ఆమోదం లేకుండా షెడ్యూల్ ఏరియాలో భూ సేకరణ చేయరాదు అన్నారు. భూస్వాముల భూముల్లో నుండి కాలువ పోకుండా నిర్వాసితులు అయిన ఆదివాసీల భూములను గుంజుకోవాలను కోవడం దుర్మార్గం



అన్నారు. ముకునూరు గుట్టల నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదివాసీలను కిందకు దించి జీవనోపాధి కోసం ఇచ్చిన ఎకరం,అర ఎకరం భూములను ప్రాజెక్ట్ కాలువ పేరుతో తీసుకుంటే ఆదివాసీలు జీవనోపాధి కోల్పోతారని అన్నారు. ఇప్పటికే ఆదివాసీల పట్టా భూములను గిరిజనేతరులు ఆక్రమించారని అన్నారు. పేసా గ్రామసభ ఆమోదం లేకుండా ఆదివాసీల సాగు భూములను సేకరిస్తే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోజిల్లాఅధ్యక్షులుకుంజమహేష్,రాము,సమ్మయ్య,తాటి లక్ష్మయ్య,మిడెం సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి ,జూన్ 28 ,ప్రజా జ్యోతి:
రాయపర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో చిన్నారి యమస్త ఫల పుష్ప అలంకరణలో శనివారం పాల్గొని ఆశీర్వదించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి. రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారంవరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రం లోని అంబేద్కర్ కాలనీ లో ఎమ్మార్పీఎస్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ నాయకుడుఐత రాజు సోదరుడు ఐత చేరాలు కూతురు ఎమస్తా పుష్పలంకరణ కార్యక్రమం లో పాల్గొని చిన్నారి ని ఆశీర్వదించిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ ముఖ్య నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, రాయపర్తి గ్రామం ప్రధాన కార్యదర్శి చందు రామ్, పార్టీ ముఖ్య నాయకులు చిన్నల ఉప్పలయ్య, గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, గబ్బేట యాకయ్య, ఎల్లస్వామి, సాయి గౌడ్, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, ఐత రవి, ఉబ్బని కిషోర్, ఐత జంపి, పిరని రాజు, గారే నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి



చిట్యాల( ప్రజా జ్యోతి) జూన్ 28:
వివిధ కారణాలతో ఇటీవల మండలంలోని పలు గ్రామాల్లో మృతి చెందిన మృతుల కుటుంబాలను శనివారం మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. చల్లగరిగా గ్రామంలో మృతి చెందిన పందుల రామక్క కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించి ఓదార్చారు అనంతరం తిరుమలాపూర్ గ్రామంలో మృతి చెందిన కంచర్ల పోషాలు కుటుంబాన్ని ఆయన పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించి తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. గత నాలుగు రోజుల క్రితం వెలేటి రామయ్య పల్లి శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడ్డ కైలాపూర్ గ్రామానికి చెందిన సకినాల కుమారస్వామి కుటుంబ సభ్యులను ఆయన కలిసి ఓదార్చారు ఆర్థిక సహాయాన్ని అందించారు. మృతిచెందిన వారి ఆత్మల శాంతించాలని కోరుతూ నివాళులర్పించారు మృతుల కుటుంబాలకు తను వెన్నంటే ఉంటానని సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీ ఆర్ఎస్ పార్టీ జిల్లా మండల నాయకులు చింతల రమేష్ ముదిరాజ్ పువ్వాటి హరికృష్ణ కన్నబోయిన అశోక్ కొత్త శ్రీనివాస్ చంద్రమౌళి బొంగోని సమ్మయ్య హిజ్గిరి ఆనందం ఎండి షంషుద్దీన్ కంచర్ల కుమార్ స్వామి కానుగుల కొమురయ్య గురుకుంట్ల కిరణ్ ఉప్పుల కిరణ్ రాయిని శ్రీకాంత్ చక్రపాణి లెంకల రాజిరెడ్డి గోపు బిక్షపతి రవి రంజిత్ వెంకన్న పూర్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడలపై ఆసక్తిని పెంచుకొని రాణించాలి

-ఎస్ఆర్ఆర్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి జూన్ 28 ప్రజా జ్యోతి:
గ్రామీణ యువత క్రీడలపై ఆసక్తి పెంపొందించుకొని శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతతను పెంపొందించుకోవాలని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జెతురం తండా గ్రామంలో స్థానిక యూత్ అసోసియేషన్ కమిటీ నాయకులకు వారి వినతి మేరకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్ ను పంపిణి చేసినఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్,ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి,మండల పార్టీ ముఖ్య నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి,రాయపర్తి మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, పార్టీ ముఖ్య నాయకులు గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, పెరటి యాదవ రెడ్డి, గబ్బేట యాకయ్య, ఎల్లస్వామి, సాయి గౌడ్, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి స్థానిక నాయకులు అయిన గ్రామ పార్టీ అధ్యక్షుడు మన్సూర్, మాజీ ఉప సర్పంచ్ జాటోత్ అనిల్,పార్టీ ముఖ్య నాయకులు నేతవత్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# డోర్నకల్ మున్సిపల్? నూతన కమిషనర్ ను కలిసిన నేతలు



**డోర్నకల్ జూన్ 28 (ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మున్సిపాలిటీకి నూతన కమిషనర్ గా నియమించబడిన నిరంజన్ ను టౌన్ పార్టీ అధ్యక్షుడు కాలా సుమేర్ చందు జైన్ ఆధ్వర్యంలో సిఎంసి డైరెక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు, మాజీ వైస్ చైర్మన్ కేశ బోయిన కోటిలింగం,మాద శ్రీనివాస్, తాళ్లూరిహనుమ, శ్రీలం శ్రీనివాస్, తార చందు,మామిడి నాగరాజు,ఎండి ఫరీద్,లు మర్యాదపూర్వకంగా కలిసి కమిషనర్ కు బోకే ఇచ్చి శాలువాలతో సత్కరించారు.

## నేరాల నియంత్రణకు పోలీసు అధికారులు

# సమర్ధవంతంగా పనిచేయాలి

### జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే





**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 28 (ప్రజాజ్యోతి)** నేరాల నియంత్రణకు పోలీసు అధికారులు సమర్ధవంతంగా పనిచేయాలనీ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా పోలీసు స్టేషన్లలో నేరాల నమోదు, పెండింగ్ కేసులు, ఎన్ బి డబ్ల్యూ వారెంట్లు, ఎస్సీ ఎస్టీ కేసులు, మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాలు, పోక్సో కేసులు, కోర్టు మానిటరింగ్, శిక్షల అమలుపై చర్చించి, పోలీసు అధికారులకు మార్గనిర్దేశం చేశారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీసు విధులను విజిబుల్ పోలిసింగ్ తో పాటు ప్రభావవంతంగా నిర్వర్తించాని అన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నందున పోలీసు అధికారులు, సిబ్బంది పకడ్బందిగా పని చేయాలని అన్నారు. సైబర్ మోసాలపై, మహిళా భద్రతపై అవగాహన కల్పించాలనీ, సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. పోలీసు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, సత్వరంగా సేవలు అందించాలని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి, కాటారం, వర్టికల్ డిఎస్పీలు సంపత్ రావు, సూర్య నారాయణ, నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# విప్లవ వీరున్ని కోల్పోయిన బహుజన సమాజం

## గాజర్ల రవి సంస్మరణ సభలో జాజుల శ్రీనివాస్ గౌడ్



**టేకుమట్ల జూన్ 28 ప్రజాజ్యోతి న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లాలోని కింటుకూరు అటవీ ప్రాంతంలో ఈనెల 18న జరిగిన ఎన్కౌంటర్ లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు,ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి,2004 శాంతి చర్చల ప్రతినిధి గాజర్ల రవి అలియాస్ గణేష్,ఉదయ్ మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే. ఆయన సంస్మరణ సభ శనివారం గాజర్ల స్వగ్రామం వెలిశాలలో నిర్వహించినారు. ఈ సంస్మరణ సభలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ,ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ లు పాల్గొన్నారు.గాజర్ల రవి కుటుంబ సభ్యులకు, ఆయన సోదరుడు గాజర్ల అశోక్ అలియాస్ ఐతు ను పరామర్శించినారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. సామాన్య కుటుంబంలో జన్మించిన గాజర్ల రవి యువకుడిగా ఉన్న రోజుల్లోనే బడుగు, బలహీన వర్గాల పేద ప్రజల పక్షాన ఎన్నో పోరాటాలు చేసి, అడవి బాట పట్టి సుమారు 33 ఏళ్ల పాటు అజ్ఞాత జీవితం గడిపి ఎన్కౌంటర్ లో మృతి చెందడంతో బహుజన సమాజం ఒక విప్లవ వీరున్ని కోల్పోయిందన్నారు. విప్లవ వీరులను కన్నా తల్లిగా వెలిశాల విరాజిల్లుతుందన్నారు. కామ్రేడ్ గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ ఆశయ సాధన కోసం పాటుపడి..సమ సమాజాన్ని నిర్మించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు డాక్టర్ చిర్ర రాజు,దాడి మల్లయ్యయాదవ్, కాసగాని అశోక్ గౌడ్, ఆముదాలపల్లి మల్లేశం,వల్లాల జగన్, టి శోభారాణి,బి ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ



**టేకుమట్ల జూన్ 28 ప్రజాజ్యోతి న్యూస్:** మండలంలోని రామకష్ణపూర్(టీ) గ్రామానికి చెందిన మోకిడి రాజు,బోండ్ల చిరంజీవికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదానాచారి అందజేశారు.అనంతరం మండలంలోని ఎంపేడు గ్రామం లో మాజీ సర్పంచ్ కొలిపాక రాజయ్య తండ్రి దాసు,సట్ల కొమురయ్య తల్లి అమృతమ్మ,వెలిశాల గ్రామంలో గాజర్ల రవి అలియాస్(గణేష్, ఉదయ్)డ్రైవర్ రాయమల్లు అలాగే మండలకేంద్రానికి చెందిన బొల్లు శ్రీనివాస్ రెడ్డి,ఇటీవల మృతిచెందినారు.వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నా ఎమ్మెల్సీ, శాసనమండల మండలి ప్రతిపక్షనేత సిరకొండ మధుసూచారి.వారి వెంట బీఆర్ఎస్ కార్మిక శాఖ మండల అధ్యక్షుడు నేరేళ్ళ రామకృష్ణగౌడ్, బొడ్డు సదానందం, ఆదిరఘు,నిమ్మల స్వామి,తోట సాగర్, పాల శంకర్,కట్ల శ్రీను, బొండ్ల ప్రభాకర్,సతీష్, గురుకుంట్ల కిరణ్, ప్రభాకర్రావు, రజీనికాంత్,తిరుపతి. వెంకన్న,రంజీత్, రాజీరెడ్డి,పూర్ణ, తదితరులు పాల్గోన్నారు.

## ఆర్ధిక సంస్కరణల పితామహుడికి ఘన నివాళి

### -తిరుమల ప్రభాకర్ రెడ్డి.



**బయ్యారం,జూన్ 28.** ప్రజా జ్యోతిఃమాజీ ప్రధాన మంత్రి,భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా బయ్యారం కాంగ్రెస్ నాయకులు సోసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పీవీ నరసింహారావు సేవలను గుర్తు చేసుకున్నారు. బహుభాషాకోవిదుడిగా,రచయితగా,ఆర్ధిక సంస్కరణల పితామహుడిగా ఆయన దేశానికి ఎనలేని సేవలను అందించారని కొనియాడారు.దేశాన్ని ప్రగతిపథంలో నడిపించడంలో పీవీ పాత్ర ఎనలేనిదన్నారు.ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వారు చేసిన సంస్కరణవాద పరిపాలన నేటికీ ఆదర్శనీయమని కొనియాడారు.విద్యా వ్యవస్థలో వినూత్న విధానాలు ప్రవేశ పెట్టారని ఈ సందర్భంగా వారు గుర్తుచేసుకున్నారు.

## మృతుని కుటుంబ సభ్యలను పరామర్శించిన

### -ఎమ్మెల్సీ సిరికొండ మదన్న



**గణపురం ప్రజాజ్యోతి జూన్ 28:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన ఒద్దుల రాంరెడ్డి కుటుంబాన్ని శనివారం శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బైరగాని కుమారస్వామి గౌడ్, రత్నం రవి, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎడెల్లి మల్లారెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచంద్రారెడ్డి, కంచరకుంట్ల రవీందర్ రెడ్డి, ఎక్కటి శ్యామల దేవి, మొగిలి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# కస్తూర్బా బాలికల పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్





**లింగాల గణపురం, జూన్, 28 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, తెలంగాణ మోడల్ స్కూల్ ల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ సంబంధిత అధికారులతో సందర్శించి నిర్వహణ తీరును పర్యవేక్షించారు. విద్యార్థులతో మాట్లాడుతూ కలెక్టర్ భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి మెనూపై వారి ఇష్ట ఇష్టాలను అడిగి తెలుసుకున్నారు. కుందారం విద్యార్థిని తాను కేజీబీవీలో విద్య బాగుందని తెలుసుకొని ఆరవ తరగతిలో చేరడం జరిగిందని 100% ఉత్తీర్ణత సాధించాలి పదవ తరగతిలో 550 మార్కులు తెచ్చుకోవాలి అన్నారు విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం నాణ్యమైన భోజనానికి శ్రీకారం చుట్టింది.ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే చదువుపై మరింత శ్రద్ధ పెరుగుతుందివిద్య బాగుందా భోజనం బాగుందా అన్న ప్రశ్నకి విద్యార్థులు సమాధానం ఇస్తూ విద్య చాలా బావుందని చేరామని, విద్య తో పాటు భోజనం కూడా బాగుందని చెప్పారు.విద్యార్థులు తృప్తిగా భోజనం చేయాలంటే ప్రతిరోజు కూరగాయలు మారుస్తూ, వారు ఎక్కువగా ఇష్టపడే కూరగాయల్ని వండించాలని నిర్వాహకులకు సూచించారు.స్టోర్ రూమ్ను తనిఖీ చేసి కోడి గుడ్ల బరువు ను పరిశీలించారు. అదేవిధంగా పల్లీల నాణ్యత, ఆయిల్ ప్యాకెట్ తయారి తేదీలను పరిశీలిస్తూ, వస్తువులను దిగుమతి చేసుకున్నప్పుడు పరిశీలించి తీసుకోవాలని తెలియజెప్పారు.ఫైర్ యంత్రాలపై ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులకు కూడా శిక్షణ ఇవ్వాలన్నారు. మోడల్ స్కూల్ ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకుంటూ విద్య ఉపాధి మార్గంగా ఉండేలా ఎంపిక చేసుకునేలా ఉపాధ్యాయులు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మార్గదర్శకులు అవ్వాలన్నారు. విద్యార్థులకు ఇస్తున్న సైన్స్ బోధన పరిశీలిస్తూ అనుమానాలను నివృత్తి పరచుకోవాలని, తద్వారా విద్యపై పట్టు సాధించవచ్చునన్నారు. ఉపాధ్యాయులు సదానందం తన కూతుర్ని ఇదే స్కూల్లో చేర్పించానని కలెక్టర్ కు తెలియపరచగా కలెక్టర్ అభినందిస్తూ తోటి ఉపాధ్యాయులకు స్ఫూర్తిగా నిలుస్తారన్నారు. మోడల్ స్కూల్ ఆవరణ ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.కార్యక్రమంలో తాసిల్దార్ రవీందర్, విద్యాశాఖ అధికారి భోజయ్య, కేజీబీవీ ప్రిన్సిపాల్ అన్నపూర్ణ, మోడల్ స్కూల్ ఇన్చార్జి సుధాకర్, ఉపాధ్యాయులు తదితరులు.

# ఉపాధిహామీలో కొత్త పనులు



**వరంగల్, జూన్ 28**

ఉపాధిహామీ పథకం కింద వర్షాకాలంలో కూలీలతో పలు రకాల పనులు చేయించే విధంగా ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు శ్రీకారం చుట్టారు. జాబ్ కార్డు ఉన్న ప్రతీ కుటుంబం వంద రోజుల పనులను సద్వినియోగం చేసుకునేలా అధికారులు, సిబ్బంది ఉపాధిహామీ కూలీలకు అవగాహన కల్పించారు. కొత్త పనులకు గ్రామ పంచాయతీల్లో దరఖాస్తులు ఇవ్వాలని రైతులను కోరారు. అయితే కూలీలు ఎంతగా పెరిగితే అంత నిధులను కేంద్ర ప్రభుత్వం అందజేస్తోంది. మ్యాన్ డేస్ పెరిగితేనే ఇతర నిర్మాణలకు నిధులు ఇచ్చే విధంగా ఈ పథకం రూపకల్పన చేశారు. పంట కాల్వలు, చేపల చెరువు, ఇంకుడుగుంతలు, కంపోస్ట్ ఎరువు, పంట పొలాలకు రోడ్ల నిర్మాణం, మొక్కలు పెంచడంతో పాటు పండ్ల తోటలు, కొబ్బరి మొక్కలు, పామాయిల్ మొక్కల పెంపకం, మునగ, జామ, బత్తాయి, మామిడి, సపోట, వెదురు వనం పెంచడం, మేకలు, గొర్రెల షెడ్లు, కోళ్ల ఫారాల నిర్మాణం చేపడతారు. ఇవేకాకుండా మరో 18 రకాల పథకాలు కూడా ఉన్నాయి. అయితే ఈ పనులు రైతులకు అనుసంధానం చేయడం వల్ల వ్యవసాయంలో మేలు జరుగుతుంది. భూమి చదునుతోపాటు వివిధ పథకాలను వర్తింప చేసేందుకు ఈజీఎస్ అధికారులు పల్లెబాట పడుతున్నారు. పంట కాల్వలతో చెరువుల నుంచి నీటిని పొలాలకు పంపించడం, చెరువుల పూడిక తీతతో నీటి నిల్వలు, పాంఫాండ్‌తో పొలాల చదును, ఇంకుడు గుంతలతో భూగర్భజలాలు పెరుగుదల, నాడవు కంపోస్ట్‌తో పంట పొలాలకు సేంద్రియ ఎరువు లభిస్తుంది. మేకలు, గొర్రెల, గేదెల పెంపకానికి షెడ్ల నిర్మాణాలు ఈ పథకంలో చేపట్టనున్నారు. ఉపాధిహామీ పథకం ద్వారా ఒక్కో కుటుంబం వంద రోజుల పాటు పనులు చేసుకుంటే సుమారు రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు వస్తుంది. దీంతో కుటుంబాలు ఆర్థిక అభివృద్ధితో పాటు సామాజికంగా ఎదిగేందుకు దోహద పడుతుంది. క్యూబిక్ మీటర్ చొప్పున లెక్క గట్టి ఉపాధి కూలీలకు కూలిని అందజేస్తారు. దీంతో వారి ఇంటిల్లి పాది పూట గడవడంతో పాటు అవసరాలను తీర్చుకుంటున్నారు.

## కామ్రేడ్ గాజర్ల రవి సంస్మరణ సభలో పాల్గొన్న ఎమ్మెల్యేలు జీఎస్సార్,రేవూరి



**టేకుమట్ల జూన్ 28 ప్రజాజ్యోతి న్యూస్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లాలోని కింటుకూరు అడవీ ప్రాంతంలో ఇటీవల జరిగిన ఎన్కౌంటర్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు,ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి,2004 శాంతి చర్చల ప్రతినిధి గాజర్ల రవి అలియాస్ (గణేష్, ఉదయ్)మృతి చెందినారు.గాజర్ల స్వగ్రామం వెలిశాలలో సంస్మరణ సభలో భూపాలపల్లి,పరకాల ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు, రేవూరి ప్రకాష్ రెడ్డి లు పాల్గొన్నారు.గాజర్ల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యేలిద్దరూ పరామర్శించి. ధైర్యంగా ఉండాలని అన్నారు.సామాన్య కుటుంబంలో జన్మించిన గాజర్ల రవి యువకుడిగా ఉన్న రోజుల్లోనే బడుగు, బలహీన వర్గాల పేద ప్రజల పక్షాన ఎన్నో పోరాటాలు చేసి, అడవి బాట పట్టి సుమారు 33 ఏళ్ల పాటు అజ్ఞాత జీవితం గడిపి ఎన్కౌంటర్లో మృతి చెందారు. సంస్మరణ సభకు పెద్ద సంఖ్యలో గాజర్ల అభిమానులు, సానుభూతిపరులు, ప్రజా సంఘాల నేతలు, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమం లో ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్,మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, కత్తి సంపత్,తోట గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటేందుకు గుంతలు తవ్వి సిద్ధంగా ఉంచాలి

**-డీఆర్డీఓ శేషాద్రి**

**కోనరావుపేట:జూన్.28(ప్రజా జ్యోతి):** వన మహోత్సవంలో భాగంగా ప్రతి గ్రామంలో మొక్కలు నాటేందుకు గుంతలను తవ్వి సిద్ధంగా ఉంచాలని డీఆర్డీఓ శేషాద్రి ఆదేశించారు. శనివారం కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో నర్సరీని సందర్శించారు.అనంతరం మామిడిపల్లి గ్రామంలో మొక్కలు నాటేందుకు తవ్విన గుంతలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అన్ని గ్రామాల్లో మొక్కలు నాటేందుకు పది రోజుల్లోగా గుంతలను తవ్వడం పూర్తి చేయాలని అన్నారు. వర్షాలు పడ్డ తర్వాత మొక్కలను నాటాలని సూచించారు. నాటిన మొక్కలను సంరక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్ రెడ్డి, ఏపీఓ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ రాజీవ్ గణేష్, పంచాయతీ సెక్రెటరీ సతీష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నూతన ఎస్ఐకి కాంగ్రెస్ నేతల సన్మానం

**రామగిరి, జూన్ 28 (ప్రతినిధి) :** రామగిరి మండలానికి నూతనంగా నియమితులైన సబ్ ఇన్‌స్పెక్టర్ తాడవేన శ్రీనివాస్‌ను ఆదివారం పేటకు చెందిన కాంగ్రెస్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. సన్మాన కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మైదం భారతి వరప్రసాద్, ముత్తారం పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎలువాక కొమురయ్య, మాజీ ఉపసర్పంచ్ అట్టే తిరుపతి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతల శ్రీనివాస రెడ్డి, చెవుల వినోద్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోడిశేల సంతోష్, %ాజ% కాలనీ యూత్ అధ్యక్షుడు కన్నూరి శ్రీకాంత్, మాజీ వార్డు సభ్యులు ఇల్లందుల సంజీవ్ పాల్గొన్నారు.